క్లుప్తంగా

అర్హులందరికీ ఇళ్ల పట్టాలు



పట్టాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

నాగలాపురం: అర్హులందరికీ పట్టాలు ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తెలిపారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ చిన్నదొరై సుధా ఆధ్వర్యంలో 70 మంది పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించాలన్నదే ముఖ్యమంత్రి జగనన్న ఆశయమని తెలిపారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అపరంజి రాజు, ఎంపీపీ సింధూ శ్యామ్, జేసీఎస్ కన్వీనర్ మోహన్ మొదలియార్, వైస్ ఎంపీపీ కుమారి, ఉప సర్పంచ్ సునీత తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే మధు

శ్రీకాళహస్తి: పట్టణంలోని రాజగోపురం వద్ద శుక్రవారం శ్రీకృష్ణదేవరాయలు విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ త్వరలో 580 కేజీల కృష్ణదేవరాయల కాంస్య విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ భూమిపూజ కార్యక్రమంలో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. శ్రీకృష్ణదేవరాయలు శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లో 80 చెరువులను నిర్మించి రైతుల కుటుంబాల్లో సంతోషాలను నింపారన్నారు. పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, నాయకులు గుమ్మడి బాలకృష్ణయ్య, సిరాజ్‌బాషా, మున్నా, జయశ్యామ్, భాస్కర్ ముదిరాజ్, చింతామణిపాండు, గణేష్,చిన్న, రమేష్,పఠాన్ ఫరీద్, మధురెడ్డి, పుట్టం రాజా, మణి, రమేష్, పసల కుమార్, గిరి, లక్కమనేని కృష్ణ, ఫజల్, రఘు, కోటయ్య, విజయకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

రసవత్తరంగా ఆటల పోటీలు



బహుమతులను అందిస్తున్న పవిత్రారెడ్డి

రేణిగుంట: రేణిగుంట పంచాయతీ కార్యాలయ ఆవరణలో మహిళలకు శుక్రవారం రిపబ్లిక్ డే సందర్భంగా ఆటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి బియ్యపు పవిత్రారెడ్డి ప్రారంభించారు. సుమారు 300మంది మహిళలు మ్యూజికల్ చైర్, లెమన్ అండ్ స్పూన్ ఆటల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వారిలో మొదటి స్థానంలో నిలిచిన ఇద్దరు విజేతలకు ఆమె 32 ఇంచుల ఎల్ఈడీ టీవీలను పంపిణీ చేశారు. మిక్సీలు, కుక్కర్లు, టిఫిన్ బాక్సులను విజేతలకు అందజేశారు. ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు సంధ్యారాణి, సర్పంచ్ నగేషం, ఉపసర్పంచ్ ఇర్ఫాన్, కోఆప్షన్ సభ్యుడు హసన్, రసూల్, ఖదీర్, జూలియన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

వీరుల త్యాగాలు అజరామరం





శ్రీకాళహస్తి: గాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండాలతో ఎమ్మెల్యే మధు, నేతలు, కోర్టులో జెండా వందనం చేస్తున్న న్యాయమూర్తి శ్రీనివాస్‌నాయక్

శ్రీకాళహస్తి: భరతమాత బానిస సంకెళ్లను తెంపి ఆసేతు హిమాచలానికి స్వేచ్ఛా వాయువు అందించడమే లక్ష్యంగా ప్రాణత్యాగానికి లెక్కచేయని అమర వీరులను స్మరించుకోవడం అందరి బాధ్యతని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రిపబ్లిక్ డే సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయ సమీపంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఆయన నివాళులర్పించారు. నాయకులు, యువకులు జాతీయ జెండాలను చేతబూని వందేమాతరం నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహనీయుల త్యాగమే ఈనాటి మన స్వేచ్ఛకు కారణమన్నారు. అనంతరం ది స్కూల్‌లో జరిగిన గణతంత్ర దిన వేడుకల్లో పాల్గొని స్వేచ్ఛకు ప్రతీకగా పావురాలను వదిలారు. శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, జనార్దన్‌రావు పవార్, శెట్టిపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో..

శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానంలో పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో గణతంత్ర దిన వేడుకలను నిర్వహించారు. భారతమాత చిత్రపటానికి నివాళులు అర్పించి, జాతీయ జెండాను ఎగురవేశారు. పాలకమండలి సభ్యులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు. ఆర్‌సీపీ గురుకులంలో జరిగిన గణతంత్ర దిన వేడుకల్లో వైఎస్సార్ సీపీ నాయకురాలు బియ్యపు పవిత్రారెడ్డి పాల్గొన్నారు. అలాగే ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రవిశంకర్‌రెడ్డి జాతీయపతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అదనపు జిల్లా న్యాయస్థాన సముదాయంలో జరిగిన కార్యక్రమంలో 12వ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాస్‌నాయక్, సీనియర్ సివిల్ జడ్జి బేబీరాణి, జూనియర్ సివిల్ జడ్జి కృష్ణప్రియ, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దార్ ద్వారకనాథరెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రమేష్‌బాబు, రూరల్ పోలీస్‌స్టేషన్ సీఐ అజయ్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సబ్‌జైల్‌లో జరిగిన వేడుకల్లో సూపరింటెండెంట్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఏర్పేడు మండలంలో..

ఏర్పేడు: ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఎంపీడీఓ గిడ్డయ్య, వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో సీఐ శ్రీరామ శ్రీనివాసులు, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు శివప్రసాద్, ఏర్పేడు, పాపానాయుడుపేట పీహెచ్‌సీలలో డాక్టర్లు శివప్రియ, నాగరాజు, వికృతమాల లక్ష్మీ నరసింహ చారిటబుల్ ట్రస్ట్ వద్ద తిరుపతి క్రైమ్ స్టేషన్ ఎస్ఐ సుమతి జాతీయ జెండా ఎగురవేశారు. నచ్చనేరిలో సిద్ధయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. మండలంలోని ఐఐటీ, ఐసర్ ప్రాంగణంలో డైరెక్టర్లు కేఎన్ సత్యనారాయణ, శాంతన భట్టాచార్య జాతీయ జెండాను ఆవిష్కరించారు.

రేణిగుంట మండలంలో..

రేణిగుంట: రేణిగుంట ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి జెండా ఎగురవేశారు. జెడ్పీటీసీ సంధ్యారాణి, ఎంపీడీవో విష్ణు చిరంజీవి పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఉదయ్‌సంతోష్ సిబ్బందితో కలసి జెండా ఎగురవేశారు. డీఎస్పీ కార్యాలయం వద్ద డీఎస్పీ భవ్యకిషోర్ మువ్వన్నెల జెండా ఎగురవేశారు. రైల్వే స్టేషన్ సమీపంలోని గాంధీజీ విగ్రహం వద్ద రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సంజీవరాయప్ప, హసన్, జయంత్‌కుమార్, ఆషా సంస్థ అధ్యక్షుడు జూలియన్‌రాజు తదితరులు జెండా ఎగరేశారు. ఇస్మాయిల్ మసీదు వద్ద మసీదు ప్రతినిధులు షాజహాన్, హబీబ్ ఖాన్, ఖాదర్‌బాషా, వలీ సాహెబ్, అబ్దుల్లా, అన్వర్ తదితరులు జెండా ఎగురవేశారు.

తొట్టంబేడు మండలంలో..

శ్రీకాళహస్తి: తొట్టంబేడు తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు సుధీర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. వైఎస్సార్ సీపీ మండల ధ్యక్షుడు వయ్యాల కృష్ణారెడ్డి, అధికారులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో మహ్మద్ రఫీఖాన్, శ్రీకాళహస్తి ఎంఈవో కార్యాలయంలో ఎంఈఓ అంబటి బాలయ్య జాతీయ జెండాను ఎగురవేశారు.









శ్రీకాళహస్తి దేవస్థానంలో జెండా వందనం, తహసీల్దారు కార్యాలయంలో.., సబ్‌జైల్‌లో .., ఏర్పేడు ఐఐటీ ప్రాంగణంలో ..









ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీఓ రవిశంకర్‌రెడ్డి జెండా వందనం, రూరల్ పోలీస్‌స్టేషన్లో...ఎంఈవో కార్యాలయం వద్ద .. ఏర్పేడు: పాల్గొన్న సీఐ, తహసీల్దార్









శ్రీకాళహస్తి: ది స్కూల్‌లో ఎమ్మెల్యే మధు, నాయకులు, రేణిగుంట ఎంపీడీఓ కార్యాలయం వద్ద.., తొట్టంబేడు తహసీల్దారు కార్యాలయంలో..

శ్రీకాళహస్తి ఎంపీడీఓ కార్యాలయంలో..

ఉత్తమ సేవలకు అవార్డులు



షఫీఖాన్ ఎంపీడీఓ



సుధాకర్‌రెడ్డి ఏఓ



రమేష్‌బాబు కమిషనర్



కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న శ్రీకాళహస్తి ఆర్డీఓ రవిశంకర్‌రెడ్డి



సుబ్రమణ్యం తహసీల్దార్



జరీనా బేగం తహసీల్దార్

శ్రీకాళహస్తి: గణతంత్ర వేడుకల సందర్భంగా శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు అవార్డులు లభించాయి. తిరుపతి జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా వీరు అవార్డులు అందుకున్నారు.

పథకాలే ప్రచార అస్త్రాలు



సభలో మాట్లాడుతున్న ఎంపీ గురుమూర్తి

కేవీబీపురం: రానున్న ఎన్నికల్లో ప్రభుత్వ పథకాలే ప్రచార అస్త్రాలుగా జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు కలిసికట్టుగా పనిచేద్దామని తిరుపతి ఎంపీ(సత్యవేడు నియోజకవర్గ సమన్వయ కర్త)మద్దిల గురుమూర్తి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కార్యాలయ ఆవరణలో పార్టీ మండల అధ్యక్షుడు గవర్లకృష్ణయ్య అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సభలో ఎంపీ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సత్యవేడులో వైఎస్సార్ సీపీ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా పనిచేయాలని తెలిపారు. జెడ్పీటీసీ సభ్యురాలు మునెమ్మ, ఎంపీపీ మునిలక్ష్మి, పార్టీ ముఖ్య నేతలు నందకుమార్, లాల్‌బాబుయాదవ్, ముదిరాజ్ కార్పొరేషన్ డైరెక్టర్ తేరణి ధనుంజయరెడ్డి, వైస్ ఎంపీపీ శీను, సరస్వతి, బీసీ సెల్ అధ్యక్షుడు హరిబాబు, ఎస్సీసెల్ అధ్యక్షుడు అరుల్, శాస్త్రిరాజు, అయ్యప్ప, గిరి, ఢిల్లి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు. తొలుత మండల కేంద్రంలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ఎంపీ పూలమాల వేసి నివాళులర్పించారు.

పాముకాటుతో ఆవు మృతి

ఏర్పేడు: మండలంలోని అముదూరు పంచాయతీ పరిధి మల్లంపల్లె పొలాల్లో శుక్రవారం పాముకాటుతో ఆవు మృతి చెందింది. గ్రామానికి చెందిన లక్ష్మి మేత కోసం ఆవును పొలాల్లోకి తోలింది. ఆవు మేతమేస్తుండగా పాము కాటు వేయడంతో అక్కడికక్కడే మృతిచెందింది. ఆవు విలువ రూ.60 వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరారు.

ఆలయ అభివృద్ధికి సహకరించండి

తొట్టంబేడు(శ్రీకాళహస్తి): శ్రీకాళహస్తి మండలం తొండమాన్‌పురంలో టీటీడీ అనుబంధంగా ఉన్న పురాతన చరిత్ర కలిగిన శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వరాలయం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని టీటీడీ చైర్మన్ కరుణాకర్‌రెడ్డిని తొండమాన్‌పురం వాసులు కోరారు. తిరుపతిలోని చైర్మన్ చాంబర్‌లో శుక్రవారం ఆయనను కలిశారు. బ్రహ్మోత్సవాలు ముగింపు సమయంలో చక్రస్నానానికి కోనేరు నిర్మించాలని కోరారు. ఆలయానికి వెళ్లే రోడ్డు విస్తరణకు చర్యలు తీసుకోవాలని, నిత్య కల్యాణం నిర్వహణకు అనువుగా కల్యాణ వేదికను నిర్మించాలని, ప్రసాదాల తయారీకి పోటు కార్మికులను నియమించాలని, టూరిజం నిధులతో నిర్మించిన గెస్ట్‌హౌస్‌ను ఆధునికీకరించి భక్తులకు ఉపయోగపడేలా చూడాలన్నారు.



టీటీడీ చైర్మన్ కరుణాకర్‌రెడ్డిని కలిసిన తొండమాన్‌పురం వాసులు

భక్తులకు మరుగుదొడ్ల వసతి కల్పించాలని కోరారు. తొండమాన్‌పురం ఆలయాన్ని కపిలతీర్థం గ్రూప్ టెంపుల్స్ నుంచి తిరుచానూరు గ్రూప్ టెంపుల్స్‌లోకి మార్పు చేయా లని విజ్ఞప్తి చేశారు. కందాటి శేఖర్‌రెడ్డి, హరికృష్ణారెడ్డి, మాధవరెడ్డి, కేశవరెడ్డి ఉన్నారు.

రోడ్ల అభివృద్ధికి రూ.1.8 కోట్లు

పిచ్చాటూరు: రోడ్ల అభివృద్ధికి తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి నిధుల నుంచి రూ.1.80 కోట్లు విడుదలైనట్టు కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఇందులో ఐదు పనులు మంజూరు కాగా నాలుగు సత్యవేడు నియోజకవర్గంలోనే ఉన్నాయి. బుచ్చినాయుడుకండ్రిగ మండలం, సంతవేలూరు నుంచి సూళ్లూరుపేట వరకు బీటీ రోడ్డు మరమ్మత్తు, అభివృద్ధి పనులకు రూ.20 లక్షలు, సత్యవేడు మండలం, వీఆర్ కండ్రిగ నుంచి టీపీపాళెం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.40 లక్షలు, వరదయ్యపాళెం మండలం చిన్నపాండూరు నుంచి వరదయ్యపాళెం వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి రూ.80 లక్షలు, తొట్టంబేడు మండలం బైరాజుకండ్రిగ నుంచి కొత్తకండ్రిగ వరకు సిమెంటు రోడ్డు నిర్మాణానికి రూ.40 లక్షలు మంజూరయ్యాయి.

శ్రీసిటీలో ఘనంగా గణతంత్ర వేడుకలు

శ్రీసిటీ (వరదయ్యపాళెం): శ్రీసిటీలో శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బిజినెస్ సెంటర్ వద్ద గౌరవ అతిథి, విశ్రాంత జిల్లా జడ్జి ఎంఆర్ శరవణ కుమార్ మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేసి శ్రీసిటీ సెక్యూరిటీ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. జడ్జి మాట్లాడుతూ సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు ప్రతిఒక్కరూ రాజ్యాంగ సూత్రాలకు కట్టుబడి మెలగాలన్నారు. శ్రీసిటీ ప్రగతిని ప్రశంసించిన ఆయన ఈ ప్రాంత అభివృద్ధి, ఉపాధి కల్పనలో శ్రీసిటీ యాజమాన్య కృషిని అభినందించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో శ్రీసిటీ భాగస్వామ్యులందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీసిటీ డీఎస్పీ జగదీష్ నాయక్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో శాంతిభద్రతలు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడంలో శ్రీసిటి సెక్యూరిటీ సేవలను అభినందించారు. సెక్యూరిటీ వైస్ ప్రెసిడెంట్ రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



జెండా వందనం చేస్తున్న విశ్రాంత న్యాయమూర్తి శరవణకుమార్

సమాజ సేవకు యువత ముందుండాలి



సుమన్‌కుమార్‌కు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

నారాయణవనం: ప్రజా, సామాజిక సేవలకు యువత ముందుకు రావాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు. వృత్తికి తోడు ప్రవృత్తిపై శ్రద్ధ చూపాలన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ కార్యక్రమానికి హాజరైన ఆయన జెడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు సుమన్‌కుమార్‌తో కలిసి కేక్ కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా జన్మదినాన్ని జరుపుకున్న సుమన్‌కుమార్‌కు అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు శాలువలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

బాపూజీ కలలు సాకారం

నారాయణవనం: పరాయి పాలన నుంచి స్వేచ్ఛాయుత గణతంత్ర భారత రాజ్యంగా మార్చిన దేశ రాజ్యాంగాన్ని గౌరవించి నడుచుకోవాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అధికారికంగా అమలులోకి తెస్తూ సమభావాన్ని మనకందరికీ నింపిన మహానుభావులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గాంధీ కలలను సాకారం చేస్తూ గ్రామ స్వరాజ్యాన్ని సీఎం జగనన్న తీసుకువచ్చారని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థతో ప్రభువ పాలన, సేవలను ఇళ్ల వద్దకే చేరుస్తూ, పారదర్శకంగా సంక్షేమాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. విజయవాడలో వైఎస్సార్ కాంగ్రెస్ పాలనలో దేశంలోనే పెద్దదైన అంబేద్కర్ సామాజిక న్యాయ శిల్పం, అంబేద్కర్ స్మృతివనం ఏర్పాటైందని అన్నారు. అనంతరం స్వీట్లు, అల్పాహారం పంపిణీ చేశారు. జెడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు కోనేటి సుమన్‌కుమార్, ఎంపీపీ దివాకర్‌రెడ్డి, సీఐ భాస్కర్‌నాయక్, ఎంఈవో ప్రభాకర్ రాజు, ఏవో గుణశేఖర్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు. నారాయణవనంలో సర్పంచ్ శారదాగణేషన్, కార్యదర్శి షణ్ముగం, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ప్రమీల, పోలీస్ స్టేషన్‌లో సీఐ భాస్కర్‌నాయక్ త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు.

బుచ్చినాయుడుకండ్రిగలో..

బుచ్చినాయుడుకండ్రిగ: పోలీసుస్టేషన్ వద్ద ఎస్ఐ వెంకట నరసింహం, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సాయి లహరి, తహసీల్దారు కార్యాలయంలో డీటీ చంద్రబాబు నాయుడు, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓలు రవీంద్రనాథ్, మునిసుబ్రమణ్యం, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగుర వేశారు. కల్లివెట్టు జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల జాతీయ జెండా రంగుల దుస్తులు ఆకట్టుకున్నాయి.

కేవీబీపురంలో..

కేవీబీపురం: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మునిలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు మునెమ్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆదర్శ, కేజీబీవీ, కేవీబీపురం జెడ్పీ హైస్కూల్‌ల్ వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గవర్ల కృష్ణయ్య, నాయకుడు నందకుమార్ త్రివర్ణపతాకాన్ని ఎగరవేశారు. వడ్డికండ్రిగ పాఠశాలలో ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సహకారాన్ని గుర్తుచేస్తూ హెచ్ఎం రమేష్ ఏర్పాటు చేసిన రాష్ట్ర పటం ఆకర్షణగా నిలిచింది. ఎస్ఐ సునీల్‌కుమార్, తహసీల్దార్ శ్రీదేవి, ఎంఈఓలు లక్ష్మీపతి, రవి కుమార్, నాయకులు పాల్గొన్నారు.





బీఎన్‌కండ్రిగ: జెండాను ఎగురవేస్తున్న ఎస్ఐ, కేవీబీపురం: కేజీబీవీలో జెండాకు వందనం



నారాయణవనం: జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, నేతలు



నాగలాపురం: జెండా ఆవిష్కరిస్తున్న ఎస్ఐ



వరదయ్యపాళెం తహసీల్దార్ కార్యాలయం వద్ద..



పిచ్చాటూరు సచివాలయం వద్ద..

నాగలాపురం మండలంలో..

నాగలాపురం: పోలీసు స్టేషన్ ఆవరణలో ఎస్ఐ టి.ఓబయ్య జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులకు స్వీట్లు పంచారు. పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ చిన్నదొరై సుధా జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అపరంజిరాజు, ఎంపీపీ శ్యామ్, నాయకులు పాల్గొన్నారు,

పిచ్చాటూరు మండలంలో..

పిచ్చాటూరు: రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారు వెంకటేశన్, మండల కార్యాలయాల్లో సూపరింటెండెంట్ రాధారాణి, జెడ్పీటీసీ విష్ణుప్రియ, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ వెంకటేశ్వర్లు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. సచివాలయాల్లో కార్యదర్శులు జెండా ఆవిష్కరించారు. సింగిల్ విండో చైర్మన్ కేటీ హరిశ్చంద్రా రెడ్డి, సర్పంచ్ కేజీ రోస్ రెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, మండల అధ్యక్షుడు చలపతిరాజు, అధికారులు పాల్గొన్నారు.

వరదయ్యపాళెం మండలంలో..

వరదయ్యపాళెం: తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ గౌరిశంకరరావు జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ సుబ్రమణ్యం రాజు, ఎంపీపీ టి.పద్మప్రియ, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు దామోదర్‌రెడ్డి, కడూరు సహకార కార్యాలయం వద్ద చైర్మన్ హరిబాబు రెడ్డి, కార్యదర్శి సంపత్, ఎమ్మార్సీ కార్యాలయం వద్ద ఎంఈఓ సరస్వతి, జెడ్పీ హైస్కూల్లో హెచ్ఎం రమణయ్య, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ ప్రతాప్ జెండాను ఎగుర వేశారు.



వరదయ్యపాళెం: కడూరు సచివాలయం వద్ద..